విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

దగాని సంగీతరావు మృతి సీపీఐకి తీరని లోటు : ముక్కమాల

విశాలాంధ్ర-గన్నవరం : కామ్రేడ్ దగాని సంగీతారావు అకాల మృతి సీపీఐకి తిరనిలోటు అని రైతు సంఘం జిల్లా అధ్య క్షులు ముక్కమాల ఉమామహేశ్వరరావు అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణ జిల్లా అధ్యక్షులు దగాని సంగీతరావు అకాల మరణానికి గన్నవరం సీపీఐ కార్యాల యంలో సీపీఐ గన్నవరం కార్యవర్గ సభ్యులు ఉముక్కమాల ఉమమేశ్వరరావు, పెద్దు వాసుదేవరావు, పెద్దు వెంకటరత్నం, కాట్రగడ్డ రామచంద్రజోషి, కట్టవరపు విజయరావు, బండారు లక్ష్మయ్య, శనగల సుబ్బారెడ్డి, మంచికంటి సాంబయ్య, గొంది శోభన చలపతిరావు, పెద్దు నిర్మల సీహెచ్ వెంకటేశ్వరరావు, సంతాపం తెలిపారు. ఆయన కుటంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఉమామహేశ్వరవు మాట్లాడుతూ సంగీతరావు సీపీఐలో సమాన్య కార్యకర్త నుండి పామర్రు నియోజకవర్గ కార్యదర్శిగా, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎదిగారని అన్నారు. పామర్రు నియోజకవర్గ సీపీఐ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని అన్నారు.

సీపీఐ కృష్ణా జిల్లా నాయకుల ప్రగాఢ సానుభూతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : దగాని సంగీతరావు అకాల మృతికి సీపీఐ కృష్ణాజిల్లా నాయకులు మోదుమూడి రామారావు, నాయకులు ఎర్రంశెట్టి ఈశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు కరపాటి సత్యనారాయణ, మహిళా సమైక్య నాయకురాలు ఓడుగు రత్నకుమారి, మోదుమూడి నాగరాజు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. సంగీతరావు కృష్ణ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడిగా, కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసి సాధించేవారని ఎల్లప్పుడు నవ్వుతూ పార్టీ నాయకులని, కార్యకర్తలను ఉత్సాపరిచే వారిని, గడిచిన రోజు విద్యుత్ సంస్కరణ వ్యతిరేక ధర్నాలో పాల్గొని హఠాత్తుగా మృతి చెందడం పార్టీకి ప్రజా సంఘాలకు తీవ్ర నష్టమని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

ఆదర్శ కమ్యూనిస్టు పార్టీ నేతలు సంగీతరావు, రంగారావు: దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ : కృష్ణాజిల్లా కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు దగాని సంగీతరావు, దేవభక్తుని రంగారావుల మృతికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్ శనివారం ఒక ప్రకనటోల సంతాపం తెలిపారు. ఇద్దరు నేతలు పార్టీలో ఎంతో హుందాగా వ్యవహరించే వారని యువతకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ముఖ్యంగా కృష్ణాజిల్లాలో జరిగిన భూపోరాటాల్లో, అణగారిన వర్గాల సమస్యలపై జరిగిన ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. దళిత వాడల్లో మౌలిక సదుపాయాలు కల్పించటానికి పార్టీ ద్వారా ఎంతో కృషి చేశారని తెలిపారు. ఒకే రోజు ఇద్దరు గొప్ప నాయకులను కోల్పోవటం పార్టీకి తీరని లోటు అన్నారు. సంగీతరావు, రంగారావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు

విశాలాంధ్ర-కూచిపూడి : దగానిసంగీతరావు ఆకస్మిక మృతి వామపక్షాల ఉద్యమాలకు తీరని లోటనే సీపీఎం నేతలు నివాళులర్పించారు. శనివారం కాదు శివారు ఎంఎం పల్లిలో ఆయన భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ రఘు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, యద్దనపూడి మధు, సిఐటీయు కార్యదర్శి కాకి రాజశేఖర్, జిల్లా అధ్యక్షురాలు చేబ్రోలు బసవపూర్ణ, మండల నాయకులు మద్దుల బసవరావు, ఆర్ మురహరరెడ్డి, ఉప్పలపు వెంకటాద్రి, గోకపై మోహన్‌రావు, దగాని రాయప్ప తదితరులు నివాళులు అర్పించారు.

దగాని సంగీతరావుకు ఘన నివాళి

విశాలాంధ్ర-కూచిపూడి : భారత కమ్యూనిస్టు పార్టీ అకుంఠతదీక్షతో నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నిబద్ధత కలిగిన నాయకుడు (యోధుడు)ని కోల్పోయిందని జిల్లా, రాష్ట్రస్థాయి పార్టీ నేతలతో మండల, గ్రామస్థాయి నేతలు, పార్టీ సభ్యులు, అభిమానులు నివాళులు అర్పించారు. కమ్యూనిటీ పార్టీ కుటుంబానికి చెందిన దగాని వీరయ్య, వెంకమ్మ దంపతులకు జన్మించిన సంగీతరావు హైస్కూల్ చదువుతూనే విద్యాభ్యాసానికి ఫులిస్టాప్ పెట్టారు. పార్టీ కార్యకర్తగా ఎర్రజెండా చేత పట్టుకుని జాతీయ అగ్రనేత చంద్రరాజేశ్వరరావుతో పాటు అలనాటి నాయకులు దోనేపూడి దత్తు, కంఠమనేని అచ్యుతరామయ్య, మాలంపాటి బాల భాస్కరరావు, కాకర్ల గోపీచంద్, మల్లుపెద్ది రామసుబ్బయ్య, ఘట్టమనేని శేషయ్య తదితర నేతలతో కలిసి చల్లపల్లి భూపోరాటాలు, మట్ల మాలపల్లి లో నివేశన స్థలాల పంపిణీ తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జీవనభృతి కోసం కోసూరు గ్రామంలో రైస్ మిల్ డ్రైవర్‌గా పనిచేస్తూ ఖాళీ సమయాలలో సీపీఐ నాయకులు కోసూరు వెంకట అప్పారావుతో కలిసిపార్టీ సేవలో నిరంతర కృషి చేశారు. 1983వ సంవత్సరం నుంచి పార్టీ సభ్యునిగా ఉంటూనే స్థానిక సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కారం కోసం కృషి సల్పడానికి ముందుండేవారు. అదే సమయంలో కోసూరులో నిర్వహించిన జాతీయ నేత రాజేశ్వరరావు సన్మాన కార్యక్రమంలో సైతం తన వంతు పాత్ర పోషించారు. కాదు శివారు ఎంఎం పల్లి శాఖా కార్యదర్శిగా కొనసాగుతూ అంచలంచలుగా ఎదిగి నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయికి చేరుకొన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు సమస్యలపై పోరాటాలు సల్పుతూ పేద వర్గాలకు మరింత చేరువయ్యారు. ఈయన సేవలు గుర్తించిన సీపీఐ అధిష్టాన వర్గం ఆదేశాలతో 2014లో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యునిగా పోటీ చేశారు. తనతో పాటు తన కుటుంబ సభ్యులను సైతం పార్టీ సేవలకు వినియోగించేవారు.

దగాని సంగీతరావుకు నివాళి

రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్, అధికారులు సంగీతరావు మృతదేహంపై అరుణ వస్త్రాన్ని కప్పారు. సంగీతరావు అల్లుడు పిడిగే సుందరరావు ప్రజానాట్య మండలి గాయకుడు చివరిక్షణం వరకు పార్టీ కార్యక్రమాలకే అంకితమై సేవచేస్తూనే తుది శ్వాస విడిచిన సంగీతరావు లేని లోటు పూడ్చలేమని నాయకులు గద్గదస్వరాలతో నివాళులర్పించారు. ప్రజానాట్యమండలి కన్వీనర్ కోసూరు వెంకట అప్పారావు, కృష్ణాజిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కోదాడ నారాయణరావు, పెనమలూరు నియోజకవర్గ మాజీ కార్యదర్శి మేరుగు విజయ్‌కుమార్, మొవ్వ మండల కార్యదర్శి, పామర్రు నియోజకవర్గ సహాయ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి చందోలు నాగేశ్వరరావు కృష్ణాజిల్లా రైతు సంఘం అధ్యక్షులు హనుమాన్ల సురేంద్ర నాథ్‌బెనర్జీ, కృష్ణాజిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రత్నకుమారి, మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు కంచర్ల కుమారి, శాఖ కార్యదర్శులు నందం వెంకటేశ్వరరావు(కాజ), కొండా నాగేశ్వరరావు (కూచిపూడి), బోరుకాటి నరసింహా రాజు (కోసూరు), నియోజకవర్గ సభ్యులు పెదపూడివెంకటేశ్వర రావు, మొవ్వ మండల అంబేద్కర్ యువజన సంఘ నాయకులు పాగోలు రమేష్ బాబు, కొప్పుల రాజేంద్ర, నియోజకవర్గం, గ్రామాలను వచ్చిన పార్టీ నాయకులు, అభిమానులు నివాళులర్పించారు.

విద్యాభివృద్ధికి బట్టు ట్రస్ట్ సేవలు

విశాలాంధ్ర-గుడివాడ : విద్యాభివృద్ధిలో ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు కొనియాడారు. శనివారం స్థానిక ఐ.ఎం.ఏ ఎదురుగా ఉన్న గంగా గ్రాండియర్ ఫంక్షన్ హాల్‌లో బట్టు వెంకటరత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీ-2023 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బట్టు మనోరంజితం మెమోరియల్ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తిరావు రఘునందన్‌రావు మాట్లాడుతూ ప్రతిభ చూపిన మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించేందుకు బట్టు వెంకటరత్నం చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి బట్టు దేవనంద్ మాట్లాడుతూ రాబోవు రోజులల్లో ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను చేస్తారన్నారు. 10వతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 2 విద్యార్థులకు రూ.15వేలు, ఒక్కరికి రూ,10వేలు, 7వేలు చొప్పున 4గురు విద్యార్థులకు 17 మందికి ఒక్కరికి రూ.3వేల చొప్పున17 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల అందజేశారు. అనంతరం విద్యార్థులను ప్రతిభవంతులగా తీర్చిదిద్దిన పురపాలక సంఘం ఉన్నత పాఠశాలకు చెందిన 8మంది ప్రధానోపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణజిల్లా ఎస్‌పి. పి.జాషువా, జస్టిస్ రఘునందనరావు సతీమణి రజిత, ఐఏఎస్ అధికారి బట్టు అంబేద్కర్, ట్రస్టు చైర్మన్ బట్టు పద్మకుమారి, సభ్యులు బట్టు ప్రసన్నకుమారి, బట్టు ప్రశాంతి, బట్టు విజయలక్ష్మి, గుత్తికొండ శ్రీరాజబాబు, గంటా రమేష్ మనోహర్, పి.వి.సత్యనారాయణ, జక్కుల విజయశేఖర్, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి నివాళులు

విశాలాంధ్ర-చల్లపల్లి : విధి నిర్వహణలో గుండెపోటుతో మరణించిన ఉపాధ్యాయుడు కొల్లూరు మృతదేహాన్ని కృష్ణా.. గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టి. కల్పలతా రెడ్డి సందర్శించి సురేష్ నివాళులు అర్పించారు. శనివారం వక్కలగడ్డ వచ్చిన ఎమ్మెల్సీ ఉపాధ్యాయుడికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉపాధ్యాయ సంఘ నేతగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేసే సురేష్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని తెలిపారు. చల్లపల్లి ఎమ్ఈవో పరిశె వెంకటేశ్వరరావు, బీటీఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కైతేపల్లి దాస్, పీఆర్టీయూ రాష్ట్రనేత దేవరపల్లి సురేష్ బాబు, కొండవీటి నాగరాజు, బి. మల్లేశ్వరరావు, ఎమ్ఈవో కార్యాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో

విశాలాంధ్ర-కృత్తివెన్ను : రాబోయే రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి సాధించే దిశగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో రూపొందిస్తుందని పెడన తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. మండలంలోని పలతడిక గ్రామంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో శనివారం కాగిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజలకు పార్టీ ప్రవేశపెట్టబోయే మేనిఫెస్టో గురించి వివరించారు. పార్టీ ఎన్నికల ప్రణాళిక భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తుందని ప్రజలకు వివరించారు. అభివృద్ధి దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీకి వచ్చే ఎన్నికల్లో అఖండ విజయం చేకూర్చాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసిరావు , కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, నిడమర్రు సర్పంచ్ బస్వాని బంగారు రాజు, నెక్కంటి విజయభాస్కరరావు మానేపల్లి శ్రీనివాసరావు, రావూరి తాతాజీ, పాలపర్తి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక పాలనకు నిదర్శనగా : మంత్రి జోగి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- సీఎం జగన్ సంక్షేమ పథకాలను ఇప్పటి వరకు 99 శాతం మంది అర్హులందరికి అందజేసి.. అర్హత ఉండి సాంకేతిక కారణాలతో మిగిలిపోయిన 1 శాతం లబ్ధిదారులను కూడా కవర్ చేస్తూ 100 శాతం సంక్షేమం అందిచాలనే దిశగా జగనన్న ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన సందర్భంగా బంటుమిల్లి మండలం ముంజులూరు, అర్తమూరు సచివాలయంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పత్రాలను మంత్రి జోగి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ.. చిన్న చిన్న సాంకేతిక కారణాలతో పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే.. వారికి లబ్ధిచేకూర్చడం, ప్రజలకు అవసరమైన సర్టిఫికేట్లు, వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష పథకాలన్ని ప్రారంభించినట్లు మంత్రి జోగి తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి..సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రంలో అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జగనన్న సురక్ష క్యాంపులను ఏర్పాటు చేసి అక్కడే ప్రజల సమస్యకు పరిష్కారం చూపుతూ అదేవిధంగా అర్హులైన వారికి పథకాలు వచ్చేలా సాంకేతిక సమస్యలను కూడా వెంటనే పరిష్కారం చూపుతున్నామన్నారు. ఇక అవసరమైన వారికి ఉచితంగా సర్టిఫికేట్లను అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మంత్రి అన్నారు. వలంటీర్లు, సచివాలయ గృహసారథులు ప్రతి ఒక్కరి ఇళ్లకు వచ్చి వారి సమస్యలను తెలుసుకుని టోకెన్లు ఇస్తారని ఇక జులై 1 నుంచి 30 వరకు సచివాలయాల పరిధిలో క్యాంపులు పెట్టి.. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్స్, పథకాల లబ్ధి, సమస్యలను మండల, సచివాలయ అధికారులు దగ్గరుండి పరిష్కరిస్తారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు . టీడీపీ హయాంలో చేసిన ఒక్క మంచిపని కూడా లేదని.. సీఎం జగన్ సంక్షేమ పథకాలు ఇస్తుంటే ముసలి కన్నీరు కార్చిన చంద్రబాబు రాష్ట్రం శ్రీలంక అవుతుందని అప్పులపాలు అవుతుందని ప్రచారం చేయించారని, ఇప్పుడు అవే సంక్షేమ పథకాలు తానూ ఇస్తానని కల్లబొల్లి మాటలు చెబుతున్నారని మంత్రి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలివెల చినబాబు, జపిటీసి మలిశెట్టి వెంకటరమణ, ఎంపిడిఓ స్వర్ణభారతి, తహశీల్దార్ ఎం సత్యనారయణ, సర్పంచ్‌లు కూనపురెడ్డి సులొచన, బొర్ర రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు మలిశెట్టి రాజబాబు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమాని శ్రీనివసరావు, మల్లేశ్వరం మర్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు పాలడుగుల బాబురావు, మట్ట నాగబాబు, వైస్ ఎంపిపి ఒడిమె చిన్నరిబాబు, సచివాలయాల సిబ్బంది ప్రజలు పాల్గోన్నారు.

'జగనన్న సురక్ష'తో సచివాలయంలో ఉచిత పౌర సేవలు : మంత్రి జోగి

విశాలాంధ్ర-కృత్తివెన్ను : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సచివాలయాల్లో ఉచిత పౌర సేవలు అందించనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. శనివారం చిన్నపాండ్రాక గ్రామంలో ఆయన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా సచివాలయాలలో సర్టిఫికెట్ జారీ ఉచితంగా చేస్తారని తెలిపారు. లబ్ధిదారులు తమకు అవసరమైన సర్టిఫికెట్ల కోసం స్థానిక వాలంటీర్లను కలిసి అర్జీ పెట్టుకున్నట్లయితే పరిశీలించి వారికి ఉచితంగా అందిస్తారని తెలిపారు. అంటే ఎటువంటి రుసుము చెల్లించకుండానే సర్టిఫికెట్లు జారీ చేస్తారని వివరించారు. అనంతరం వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు మైలా రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి గంగాధరరావు, పట్టపు నాగేశ్వరావు, కూనసాని లక్ష్మాజి, ఆకన సాయి, కొక్కిలగడ్డ బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

వైద్యంపై నమ్మకం పెంచాలి : జేసీ

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలందించి ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెంచాలని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ సూచించారు. శనివారం మధ్యాహ్నం చల్లపల్లిలో సామూహిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని వసతులను ఆమె క్షుణంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి అక్కడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీల వివరాలను ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసిన కేసుల్లో సాధారణ ప్రసవాల వివరాలను, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ ను పరిశీలించి మందుల రికార్డులను పరిశీలించారు. అలాగే అవుట్ పేషెంట్ రిజిస్టర్ ను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. గత రెండు సంవత్సరాలుగా ఈ ఆసుపత్రిలో డెలివరీ కేసులు నమోదు కాకపోవడంపై జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. జనరల్ సర్జన్ ఎందుకు ఇక్కడ నియమించబడలేదు అని జాయింట్ కలెక్టర్ అడిగారు. డెలివరీ కేసులు మెడికల్ ఆఫీసర్ చూడరా అని ఒక వైద్యురాలిని జేసి ప్రశ్నించగా, ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేదని ఆమె సమాధానం ఇవ్వడంతో అందుకు స్పందించిన జాయింట్ కలెక్టర్ తాను ఎంబిబిఎస్ చదువుకున్న డాక్టర్ ను అని మెడికల్ ఆఫీసర్లు ప్రసవాలు చేయవచ్చని జవాబు ఇచ్చారు. ఆసుపత్రి నుంచి డ్రైనేజీ సౌకర్యం ఎందుకు సరిగా పనిచేయడం లేదని ప్రశ్నించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ అధికారి ఐ. కిషోర్, చల్లపల్లి తహసిల్దార్ కే. గోపాలకృష్ణ, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ సుమా చౌదరి, డాక్టర్ ఉమా, డాక్టర్ మహేష్, నర్సింగ్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

తెలుగురావుపాలెంలో 'జగనన్న సురక్ష' : జేసీ

విశాలాంధ్ర-ఘంటసాల : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తెలుగురావుపాలెంలో విజయవంతంగా నిర్వహిస్తున్నారని, జాయింట్ కలెక్టర్ ఎస్ అపరాజిత సింగ్ అన్నారు. ఆమె మాట్లాడుతూ దేశ చరిత్రలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పాలన ప్రజల వద్దకే వెళ్లిందన్నారు. కుల మాత పార్టీలకు అతీతంగా ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాలు అందని వారుంటే వారికి జగనన్న సురక్షిత కార్యక్రమం ద్వారా 11 రకాల సేవల ద్వారా అర్హులైన వారికి అందించాలనే లక్ష్యంతో చేపట్టారని అన్నారు. జులై 1వ తేదీ నుంచి 31 వరకు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఐ కిషోర్‌ఏ, ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, సచివాలయాల కన్వీనర్ వేమూరి ప్రవీణ్ సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, తహసిల్దార్ బి రామానాయక్ సెక్రటరీ జి శ్రీనివాస్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మరోసారి జగన్ సీఎం అయితే రాష్ట్ర భవిష్యత్ అంధకారమే

టిడిపి నాయకులు పరుచూరి బోస్

విశాలాంధ్ర-ఘంటసాల: ఈ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి మరోసారి సీఎం అయితే రాష్ట్ర భవిష్యత్తు అంధకారమేనని తెలుగుదేశం పార్టీ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ ఆవేదన చెందారు. మండల పరిధిలోని తాడేపల్లి లోని ఆయన నివాసంలో టిడిపిలో చేరిన సందర్భంగా బోస్ మాట్లాడుతూ నా 46 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఇలాంటి పరిపాలన ఎన్నడు చూడలేదన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు ఆయనతో ప్రజాసంకల్పయాత్ర చేశానని ఆ యాత్రలో చెప్పిన వాగ్దానాలన్నీ నీటి మూటలగా మిగిలాయన్నారు. ఈ రాష్ట్రానికి రాజధాని లేకపోవడం ఎంతో బాధాకరమని యువత గంజాయి మత్తులో ఊగిపోతుందని విచారం వ్యక్తం చేశారు. నేను పార్టీలో చేరటానికి సహకారం అందించిన మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, మండల పార్టీ నాయకులు తుమ్మల చౌదరిబాబు ఉప సర్పంచ్ అయినపూడి భాను ప్రకాష్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ నా వెంట నడిచిన వైసిపి కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు దండమూడి నాగేశ్వరరావు కొండేటి ప్రసాద్ పార్టీ నాయకులు అంబటి వెంకటేశ్వరరావు కుంపటి సుబ్బారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఆంగ్ల శాఖ, జై కే సి, ఐ క్యు ఏసి లో సంయుక్తనిర్వహణలో శనివారం విద్యార్థులకు బేసిక్ కాన్సెప్ట్ ఆఫ్ ఐ సి టి అంశంపై ఒకరోజు శిక్షణ తరగతులునిర్వహించారు. గుడివాడ ఏఎన్నార్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం బి సువర్చల రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించి ఇన్ఫర్మేషన్ మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీకి సంబంధించినప్రాథమిక అంశాలపై వివరిస్తూ అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ కె ఆర్ మంజుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోనాక్ కోఆర్డినేటర్ ఎల్వీ కృష్ణారావు, ఇంగ్లీషు అధ్యాపకులు డాక్టర్ జెకల్పన, జెకెసి సభ్యులు డిసురేష్, అధ్యాపకులు వై సునీత, డాక్టర్ఏవివిమల్లేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయవాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ నెం: 480/2022
ఓ,యస్ నెం: 1485/2022
పిటీషన్ : పులి నక్షిత్రం ...పిటీషనర్/ వాది
మరియు
సోలె పరిశుద్ధం మరియు ఒకరు
.....రెస్పాండెంట్/ ప్రతివాదులు
2వ రెస్పాండెంట్ అడ్రసు.
సోలె రాబర్ట్ తండ్రి యోసోబు వయస్సు 35సం॥లు, కోమటి గుంట గ్రామం తెన్నేరు గ్రామ పంచాయితీ , కంకిపాడు మండలం , కృష్ణా జిల్లా
పై నెంబరు గల దావాలో 2వ రెస్పాండెంట్ కు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు జరుపుటకు కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నందున ఇందుమూలంగా తెలియ జేయుటమైనది. కావున ది. 24-07-2023 తేదిన ఉదయం 10-30గం॥లకు పైకోర్టు ఎదుట హాజరై నీకు అభ్యంతరములు ఉన్నయెడల తెలుపవలెను.లేని పక్షమున పరోక్షమున తీర్మానము చేయుదురు
(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా ది. 24-07-2023
ఇట్లు :- పులి కేశవ బాబు, బి.ఎ,బిఎల్, తలారి గురువర ప్రసాద్, అడ్వకేట్స్, విజయవాడ, సెల్: 98855 88730

మహారాజశ్రీ విజయవాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ,యస్ నెం: 1485/2022
పిటీషన్ : పులి నక్షిత్రం .... వాది
మరియు
సోలె పరిశుద్ధం మరియు ఒకరు
.....ప్రతివాదులు
2వ ప్రతివాది అడ్రసు.
సోలె రాబర్ట్ తండ్రి యోసోబు వయస్సు 35 సం॥లు, కోమటి గుంట గ్రామం తెన్నేరు గ్రామ పంచాయితీ , కంకిపాడు మండలం , కృష్ణా జిల్లా
పై నెంబరు గల దావాలో 2వ ప్రతివాదికి కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు జరుపుటకు కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నందున ఇందుమూలంగా తెలియ జేయుట మైనది. కావున ది. 24-07-2023 తేదిన ఉదయం 10-30గం॥లకు పైకోర్టు ఎదుట హాజరై నీకు అభ్యంతరములు ఉన్నయెడల తెలుపవలెను.లేని పక్షమున పరోక్షమున తీర్మానము చేయుదురు
(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా ది. 24-07-2023
ఇట్లు :- పులి కేశవ బాబు, బి.ఎ,బిఎల్, తలారి గురువర ప్రసాద్, అడ్వకేట్స్, విజయవాడ, సెల్: 98855 88730

కాళిదాసు నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారు

విశాలాంధ్ర-గుడివాడ : తను నమ్మిన సిద్ధాంతాన్ని కోసం చివరి కంటూ పనిచేసిన నాయకుడ కామ్రేడ్ లంక కాళిదాసు అని సియం జిల్లా క్యార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్.రఘు అన్నారు. శనివారం పెద్ద కాలువ సమీపంలోని ఆర్యవైశ్య సత్రంలో కామ్రేడ్ లంక కాళిదాసు సంతాప సభను నిర్వహించారు. తొలుత అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ రఘు మాట్లాడుతూ తను నమ్మిన సిద్ధాంతాన్ని కోసం చివరి వరకు పనిచేసిన వ్యక్తి కాళిదాసున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకుల ఆర్‌సిపి రెడ్డి, తెలుగు రైతు నాయకుడు చల్లగుల్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు, గాంధీ, సిఐటీయు కార్యదర్శి టి.లక్ష్మణారావు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో దగా పడ్డ ప్రజలు : బొడ్డు

విశాలాంధ్ర-పెడన : జగన్ ప్రభుత్వం నవరత్నాల పేరుతో నకిలీ రత్నాలను అమలు చేస్తుందని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావుఆరోపించారు. శనివారం ఆయన స్వగృహంలో మాట్లాడుతూ ప్రధాన హామీలలో నవరత్నాలను 40అంశాలతో అమలు చేస్తామని అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం అందులో 39 అంశాలు అమలు కాలేదని, కొన్ని పాక్షికంగా అమలు చేశారని వేణుగోపాలరావు అన్నారు. అమ్మ ఒడి పథకం కింద ప్రతి పిల్లవానికి రూ.15 వేలు అందజేస్తామని అధికారం చేపట్టాక కేవలం ఒకరికి మాత్రమే పథకాన్ని వర్తింపజేసి అందులో స్కూల్స్ నందు అభివృద్ధి పేరిట కోతలు విధించి తల్లులను మోసం చేస్తూ రూ13 వేలు సగం మందికి మాత్రమేఅందజేశారని అన్నారు.

సమస్యలు పరిష్కారానికే 'జగనన్న సురక్ష'

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రజల వద్దకు పాలన చెరువ చేయాలని సచివాలయ వ్యవస్థ ప్రారంభించి 'జగనన్న సురక్ష ' ద్వారా అన్ని సమస్యలు పరిష్కారానికి నూతన శకాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు.శనివారం పమిడిముక్కల సచివాలయ ప్రాంగణంలో జగనన్న సురక్ష పథకాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రజలకు కావాల్సిన వివిధ ధృవీకరణ పత్రాలు ఉచితంగా ఇచ్చి సంక్షేమ పథకాలు అర్హులందరికీ ఇస్తారని తెలిపారు.గత నాలుగు సంవత్సరాల లో గడప గడపకు,అమ్మ ఒడి రైతు భరోసా ఆరోగ్య శ్రీ గ్రామంలో వెల్నెస్ కార్యక్రమాల ద్వారా నేరుగా లబ్ధిదారుల కు అందిస్తున్నారని తెలిపారు.ఈ ధృవీకరణ పత్రాలు కు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన పనిలేదని తెలిపారు.మండలంలో ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యం.సునీత యంపిపి కాసాని వేద సుప్రజ వైయస్ యంపిపి కొడమంచిలి మహేష్ యం.మహేష్ చంద్రపాల్ శొంఠి వెంకటేశ్వరరావు తహశీల్దార్ డి. రాజ్యలక్ష్మి యంపిడిఓ సుధాప్రవీణ్ అధికారులు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చల్లపల్లిలో...

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం చల్లపల్లి గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రారంభించారు. సచివాలయం - 1 పరిధిలో ఉచిత సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందచేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల ద్వారా ప్రజలకు ఇంటివద్దకే సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, తహసీల్దార్ కె. గోపాలకృష్ణ, మండల ప్రత్యేక అధికారి గంజి శ్రీనివాసరావు, ఈవోఆర్డీ బూరేపల్లి అశోక్ కుమార్, కార్యదర్శి పివి. మాధవేంద్రరావు, ఎంపీటీసీ మోపిదేవి ద్వారకానాథ్, పాగోలు ఫణి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి వైద్యుడే ప్రత్యక్ష దైవం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రతి ఒక్కరికి వైద్యుడే ప్రత్యక్ష దైవంగా కనిపిస్తారని దానిని మరింత పెంచే విధంగా వైద్యులు సేవ చేయాలని పలువురు సూచించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శనివారం రైల్వే హాస్పిటల్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్ ఎఆర్ఎంఓ (రైల్వే మెడికల్ ఆఫీసర్ల అసోసియేషన్, విజయవాడ) సంయుక్తంగా ఒక సభ నిర్వహించారు.ముందుగా డా.బి.సి.రాయ్ యొక్క గ్రంథ పట్టిక పై పవర్‌పాయింట్ ప్రదర్శనను అందించారు. ఎసిఎమ్ఎస్ డాక్టర్ ఎమ్.జైదీప్ డాక్టర్ల బృందానికి స్వాగతం పలికి మాట్లాడుతూ కులం, మతం, వర్గం, ప్రాంతాలకు అతీతంగా చిత్తశుద్ధితో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను ప్రపంచమంతా దైవంతో సమానంగా భావిస్తారన్నారు. ప్రపంచం మొత్తం గౌరవించే ఏకైక వృత్తి వైద్యరంగమేనన్నారు. అటువంటి వైద్యులు తమ వ్యక్తిగత సమస్యల కంటే వైద్య సేవలు అవసరమైన రోగికే ఎక్కువ సమయం కేటాయిస్తారన్నారు.వైద్యులు వ్యక్తిగతంగా ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ ఎంతో సహనంతో వైద్య సేవలు అందించేందుకు తమ వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేస్తున్నారన్నారు. ప్రాణాపాయంలో ఉన్న ఒక వ్యక్తికి పునర్జన్మను ఇవ్వడం అంటే అతన్ని నమ్ముకున్న కుటుంబాన్ని కూడా కాపాడినట్లేనన్నారు.అనంతరం వైద్య విద్య (సి.ఎమ్.ఈ) కార్యక్రమం కింద డాక్టర్ మురళి /ఆర్థో సర్జన్ కటి వెన్నునొప్పిపై సెమినార్ జరిగింది. కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రాణాలు కోల్పోయిన వైద్యుల జ్ఞాపకార్థం వైద్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ కన్సల్టెంట్ డాక్టర్ సత్యనారాయణ, అడ్మినిస్ట్రేషన్ ఎసిఎంఎస్ డాక్టర్ రవికాంత్, పీడియా ట్రిషియన్ డాక్టర్ సీతారాం, వైద్యుల బృందం పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ నియోజకవర్గంలోని స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ భాగ్యలక్ష్మి తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని 34, 35 డివిజన్లలో శనివారం ఎమ్మెల్యే, మేయర్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్హులకు సంబంధిత ధృవీకరణ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు ఇక్కడే ఉండి ధృవీకరణ పత్రం అందిస్తారన్నారు. 34వ డివిజన్‌లో 700 ధృవీకరణ పత్రాలు ఇస్తున్నట్లు తెలిపారు. అక్కడిక్కడే ధృవీకరణ పత్రాలు ఇచ్చేందుకు కృషి చేయడం జరిగిందని, గత ప్రభుత్వంలో అందరికీ కాదు కొందరికే పథకాలు ఇవ్వడం జరిగిందన్నారు. నేడా పరిస్థితి లేదని 11 రకాల ధృవీకరణ పత్రాలు ఇవ్వటంతో పాటు ప్రజలకు మంచి చేసేందుకే కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు బీ.పుణ్యశిల, బీ.మనెమ్మా, వీఎంసీ అదనపు కమిషనర్ ఎం.శ్యామల, రెవిన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి : జేసీ సంపత్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.సంపత్‌కుమార్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం సచివాలయం వద్ద శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమ క్యాంప్‌లో జేసీ, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందాలనదే ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. అర్హత ఉండి వివిధ కారణాలతో లబ్ది చేకూరని వారు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నిర్వహించే క్యాంపుల్లో వారికి అవసరమైన ధృవ పత్రాలను ఇప్పవచ్చన్నారు. ప్రజలకు అవసరమైన జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంభ వివాహ ధృవీకరణ పత్రాలు, సీసీఆర్‌సీ కార్డులు, మొబైల్‌కి ఆధార్ అనుసందానం, కొత్త రేషన్ కార్డు, కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాలు, వివరాల్లో మార్పులు, చేర్పులు వంటి 11 రకాల ధృవపత్రాలు ఉచితంగా అందజేస్తున్నారన్నారు. జూలై 24వ తేది నుండి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రతీ ఇంటిని సందర్శించి అర్హత ఉన్నప్పటికి లబ్ది పొందని వారిని గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి కావాల్సిన పత్రాలను సేకరించడం జరిగిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో నిర్వహించే క్యాంపుల ద్వారా ప్రజలు తమ సమస్యలను తెలిపి పరిష్కరించుకోవచ్చునన్నారు. తుమ్మలపాలెం గ్రామానికి చెందిన 926 కుటుంబాల సర్వే పూర్తిచేసి సమస్యలున్న 244 మందిని గుర్తించి వారికి టోకెన్‌లు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 78 వివిధ రకాల సర్టిఫికేట్లను జారీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కే.శ్రీనివాస్, తుమ్మలపాలెం సర్పంచ్ కే.వెంకటరమణ, తహాశీల్థార్ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'సికిల్‌సెల్ అనీమియా' నిర్మూలనకు కార్యాచరణ ప్రణాళిక

వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ.కృష్ణబాబు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రాష్ట్రంలో సికిల్‌సెల్ అనీమియా వ్యాధిని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు కార్యచరణ ప్రణాళిక రూపొందిం అమలు చేయనున్నట్లు వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ.కృష్ణబాబు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ శనివారం మధ్యప్రదేశ్ నుండి వర్చువల్‌గా ప్రారంభించిన జాతీయ సికెల్ సెల్ అనీమియా నిర్మూలన ఉద్యమ కార్యక్రమంలో నగరంలోని సిద్దార్ధ మెడికల్ కళాశాల నుండి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, ముఖ్యకార్యదర్శి కృష్ణబాబు, కమీషనర్ జె.నివాస్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సికిల్‌సెల్ అనీమియా నిర్మూలనకు కార్యచరణ ప్రణాళిక రూపొందించుకుని 2047 సంవత్సరం నాటికి పూర్తి స్థాయిలో నిర్మూలించాలని పీఎం పిలుపునిచ్చారన్నారు. స్క్రీనింగ్‌ను ర్యాపిడ్‌కిట్‌తో నిర్ధారణ చేయడం, హెచ్‌బీఎల్‌సీ మిషన్ ద్వారా రక్త నమూనాలు తీసుకుని సికెల్‌సెల్ అనీమియా, తలసీమియా తెలుసుకోవటంతో పాటు ఈ రెండు పద్ధతుల్లో త్వరితగతిన పూర్తి అయ్యే దానిని ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు. పాడేరులో జీరో నుండి 40 ఏళ్ళ వయస్సుగల వారికి స్క్రీనింగ్ చేస్తున్నామన్నారు. తొలిదశగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను చేశామని, మిగిలిన వారిని దశల వారిగా స్క్రీనింగ్ చేసి భవిష్యత్ తరాలు ఈ వ్యాది బారిన పడకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సికెల్‌సెల్ అనీమియాపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ కమీషనర్ వెంకటేషన్, హెల్త్ డైరెక్టర్ వీ.రామిరెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, సిద్దార్థ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ జే.సుమన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

కామ్రేడ్ దగాని మృతికి... సీపీఐ తిరువూరు నాయకుల సంతాపం

విశాలాంధ్ర-తిరువూరు: కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు, సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ దగాని సంగీతరావు మృతికి తిరువూరు సీపీఐ నాయకులు సంతాపం తెలిపారు. విజయవాడ కామినేని హాస్పిటల్‌లో శనివారం తెల్లవారు జామున 3 గంటలకు గుండెపోటుతో మరణించిన దగాని అకాల మరణానికి చింతిస్తూ, కుటుంబ సభ్యులకు సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్‌లు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులుగా వ్యవసాయ కార్మికులను సమీకరించి జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణానికి కృషి చేశారని, ఉమ్మడి కృష్ణా జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహించిన అనేక భూ పోరాటాలలో కామ్రేడ్ దగాని సంగీతరావు అలుపెరుగని పోరాటం చేశారని కృష్ణయ్య తెలిపారు. సెంటు భూమిలేని నిరుపేదలకు భూ పట్టాలు పంపిణీ చేసిన ఘనత సంగీతరావుకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శిగా కూడా సుదీర్ఘకాలం పనిచేసిన సంగీతరావు ప్రజా సంఘాలను నిర్మాణాత్మకంగా నడిపారని, ఆయన మరణం వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐకి తీరని లోటని సంఘ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు అన్నారు. నేటితరం కమ్యూనిస్టు పార్టీ శ్రేణులకు కామ్రేడ్ దగాని సంగీతరావు సేవలు చిరస్మరణీయమని, ఆయన సేవలను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని నాగుల్ మీరా కొనియాడారు.

అభిమానులా.. అసాంఘిక శక్తులా !

తొలి ప్రేమ సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్ స్క్రీన్ ధ్వంసం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: అభిమానులా లేక అసాంఘిక శక్తులో కానీ తొలి ప్రేమ సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్ స్క్రీన్‌ను ధ్వంసం చేశారు. ఈ ఘటన విజయవాడ గాంధీనగర్‌లోని కపర్ది థియేటర్‌లో జరిగింది. ఈనెల 30వతేదీన కపర్ది థియేటర్‌లో తొలిప్రేమ సినిమా రీరిలీజ్ థియేటర్‌లో ప్రదర్శించారు. నాలుగు షోలు ప్రదర్శించారు. సెకండ్ షోలో అభిమానులో లేక అసాంఘిక శక్తుల్లో కానీ థియేటర్‌లోని స్క్రీన్ చించి, కుర్చీలు విరగొట్టి నానా భీభత్సవం సృష్టించారు. తొలి ప్రేమ రీరిలీజ్‌తో సుమారు రూ.6లక్షలు నష్ట వాటిల్లిందని లబోదిబో మంటున్నారు. నగరంలోని కొన్ని థియేటర్‌లు కూడా సినిమాలను ప్రదర్శించారు. ఆ థియేటర్ల యజమానులు పోలీసులకు సమాచారం ఇచ్చి బందోబస్తులు ఏర్పాటు చేసుకున్నారు. సినిమా ప్రదర్శన పై కపర్ది థియేటర్ యాజమాన్యం మాత్రం పోలీసులకు సమాచారం ఇవ్వదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఘటన స్థలాన్ని సత్యనారాయపురం పోలీసులు పరిశీలించారు. స్క్రీన్ పూర్తిగా ధ్వంసమైంది. కుర్చీలు విరిగిపోయాయి. ఈమేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : జగనన్న సురక్ష ద్వారా ప్రజల నుంచి వచ్చే వినతులను పరిష్కరిస్తారని మండల ప్రత్యేక అధికారి రుక్మాందయ్య అన్నారు. రెడ్డిగూడెం సచివాలయం-1లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ విష్ణుప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రుక్మాందయ్య మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే వినతులను పరిష్కరించడం కోసం అభ్యర్థులు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు ద్వారా చేకూర్చే లక్ష్యంతో జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా జగనన్న సురక్ష ద్వారా నేటి సచివాలయాల ద్వారా ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి, ఎంపీపీ రామినేని దేవి ప్రవణ్య, సర్పంచ్ మల్లాది రాణీ, సచివాలయాల కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సలహ మండలి అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ పాల్, పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై శాకంబరీ ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : విజయవాడ ఇంద్రకీలాద్రిపై శాకంబరీ ఉత్సవాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. మూడు రోజులపాటు శాకంబరీ దేవిగా దుర్గమ్మ దర్శనం ఇస్తారు. అమ్మవారి మూల విరాట్‌ను వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణాన్ని సైతం కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఇంద్రకీలాద్రిలో ఉపాలయాలకు కూరగాయలతో తోరణాలు కట్టి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. దర్శనానికి వచ్చే దుర్గమ్మ భక్తులకు అమ్మవారికి అలంకరించిన కూరగాయలతో కదంబం ప్రసాదం ఉత్సవాలు జరిగే మూడు రోజుల పాటు పంపిణీ చేయనున్నారు. దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు తరలివస్తున్నారు.

సృష్టిలో ప్రత్యక్ష దైవం వైద్యుడే...

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రపంచంలో ఎన్నో మతాలు ఉన్నాయి.ఆయా మతాల ఆధారంగా భగవత్ స్వరూపాన్ని ఆరాధిస్తుంటాం. కానీ ప్రపంచంలో ఏ మతం ఆచారం పాటించినప్పటికీ, ప్రతి వ్యక్తికి వైద్యుడే ప్రత్యక్ష దైవంగా కనిపిస్తారని ఎపి ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేష్ మరియు పలువురు వైద్యులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, మతం, వర్గం, ప్రాంతాలకు అతీతంగా చిత్తశుద్ధితో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను ప్రపంచమంతా దైవంతో సమానంగా భావిస్తారన్నారు. ప్రపంచం మొత్తం గౌరవించే ఏకైక వృత్తి వైద్యరంగమేనన్నారు. అటువంటి వైద్యులు తమ వ్యక్తిగత సమస్యల కంటే వైద్య సేవలు అవసరమైన రోగికే ఎక్కువ సమయం కేటాయిస్తారని తెలిపారు. పశ్చిమ బెంగాల్ కు చెందిన డాక్టర్ బి. సి. రాయ్ అందించిన అపూర్వ వైద్య సేవలకు గుర్తుగా ఆయన మరణించిన జూలై 1వ తేదీని జాతీయ వైద్యుల దినోత్సవంగా భారత ప్రభుత్వం గుర్తించడం భారతీయ వైద్య వృత్తికి దక్కిన గౌరవమన్నారు. ప్రపంచ దేశాలతో పోల్చుకుంటే మనదేశంలో వైద్యులకు అపారమైన గౌరవం, పేరు ప్రఖ్యాతులు ఉన్నాయన్నారు. ఇటువంటి రంగంలో ఉన్న వైద్యులను గుర్తించి గౌరవించడం ఉద్యోగ సంఘాలుగా తమ బాధ్యతగా పేర్కొన్నారు.అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి. వెంకటేష్ మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు సేవల అందించడం లో ఉద్యోగుల పాత్ర ప్రధానం అన్నారు.ఉద్యోగుల రోగుల ను ఆప్యాయతతో పలకరిస్తూ మందులను సమయానికి అందించి నప్పుడు త్వరగా కోలుకుంటారు అని అన్నారు .వైద్యులు ఉద్యోగుల సమన్వయం తో పారదర్శకమైన సేవలు అందించడం ద్వారా ఆసుపత్రి అభివృధి లో భాగస్వామ్యులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో గాస్ట్రో ఎంట రాలజిస్ట్ డా.జగన్ మోహనరావు డా.వాణి డా.శ్యామ్ ఎపి ఎన్జీవో నేతలు బి.వి రమణ రాజా చౌదరి, కె. మధుసూధన్ రావు కాసిం సాహెబ్ కె. శివలీల, విజయశ్రీ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సిద్దార్థ వైద్య కళాశాల, దంత వైద్యశాల,ఉద్యోగులు పాల్గొన్నారు.

తిరుపతమ్మకు పుట్టింటి గ్రామం నుండి ఆషాడం సారె

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారికి అమ్మవారి పుట్టినిల్లైన అనిగండ్లపాడు గ్రామం నుండి ఆ గ్రామ మహిళలు పెద్ద ఎత్తున ఆషాడ మాసం సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, ధర్మకర్తలు కోలా రామారావు, ఆదిమూలం నరసింహారావు, పాల్గొన్నారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేడు శాకంబరీదేవిగా తిరుపతమ్మ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : గోపయ్యస్వామి సమేత తిరుపతమ్మ అమ్మవారు, సహదేవ తాముర్తులు ఆదివారం శాకంబరీ దేవతలుగా దర్శనం ఇవ్వనున్నారని ఆలయ చైర్మన్ ఇంజం కేశవరావు తెలిపారు. అందుకు సిద్ధం చేసిన కూరగాయలు, పండ్లు, వివిధ రకాలు అయిన ఆకుకూరలను శనివారం చైర్మన్ పరిశీలించారు. వివిధ రాకలైన పలాలతో దేవతలను ఆలయ పూజారులు, వేదపండితులు ఆలయ సిబ్బంది అలంకరణ చేస్తారని, ఆదివారం తెల్లవారు జామున్న 5 గంటలనుండి అమ్మవారిని భక్తులు దర్శించుకోవాలని చైర్మన్ తెలిపారు.

ఈద్గా వద్ద మొక్కలు పెంపకానికి మోటర్ వితరణ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : స్థానిక బలుసుపాడు రోడ్ లోని ఈద్గా వద్ద ఇటీవల ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను రూ.50వేలతో మొక్కలను అందజేయగా వాటి సంరక్షణకు గాను అవసరమైన మోటారు కొనుగోలుకు కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ సామినేని ఉదయభాను చేతుల మీదుగా ఈద్గా కమిటీ చైర్మన్ మరియు పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ మొహిద్దిన్ కి అందజేశారు.

కంచికచర్ల పట్టణ ఎస్ఐ-2గా హైమావతి బాధ్యతలు

విశాలాంధ్ర- కంచికచర్ల: గతంలో విజయవాడ సిటీ స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐగా విధులు నిర్వహించి సాధారణ బదిలీలో భాగంగా కంచికచర్ల ఎస్సై 2 గా బాధ్యతలు స్వీకరించారు. విధి నిర్వహణలో భాగంగా ఆల్ ఇండియా స్థాయిలో రజత పతకం తో పాటు డిజిపి స్థాయిలో ఆమె పలు అవార్డులు రివార్డులు అందుకున్నారు. కంచికచర్ల ఎస్సై 2 గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

వాహన చోరీలు - గంజాయి వ్యాపారం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ఒకవైపు ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తూ, మరోవైపు గంజాయి వ్యాపారం, సేవనం చేస్తున్న నిందితులు విస్సన్నపేటలో పట్టుబడ్డారు. మైలవరం ఏసీపీ ఎం.రమేష్ తెలిపిన వివరాల ప్రకారం, సుమారు నెలరోజుల క్రితం విస్సన్నపేటలో గంజాయి సేవిస్తుండగా, పోలీసులు దాడి చేసి, ఇరువురు నిందితులను పట్టుకున్నారు. వీరి వద్ద 1,100గ్రాముల గంజాయి లభ్యమవ్వటంతో, వీరికి ఎక్కడి నుంచి ఇది లభిస్తుందనే విషయమై విచారణ ఆరంభించామన్నారు. ఈ విచారణలో రెడ్డిగూడెం మండలం ముచ్చినపల్లి గ్రామానికి చెందిన గంటా జీవన్, విజయవాడ గుణదల ప్రాంతానికి చెందిన నరహరిశెట్టి సాయికుమార్‌లు విస్సన్నపేటలో గంజాయి విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. గంటా జీవన్ విస్సన్నపేట రాజీవ్‌నగర్, రెడ్డిగూడెం మండలం కూనపరాజుపర్వ గ్రామంలో రెండు ద్విచక్రవాహనాలను చోరీ చేసినట్లు వివరించారు. ఈ వాహనాలతో సాయికుమార్‌తో కలసి అల్లూరి మన్యం జిల్లా సీలేరు ప్రాంతంలో తక్కువ ధరకు లభిస్తున్న గంజాయిని కొనుగోలు చేసి, ఇదే అలవాటు ఉన్న విస్సన్నపేటకు చెందిన ప్రశాంత్, ఈశ్వర్ అనే యువకులకు సరఫరా చేసి, మరికొంత గంజాయిని సేవిస్తున్న సమయంలో పోలీసులు దాడి చేసి, ఇరువురు నిందితులను పట్టుకున్నట్లు వివరించారు. ఏసీపీ రమేష్‌తోపాటు తిరువూరు సీఐ ఆర్.భీమరాజు, ఎస్ఐ జీవీవీ.సత్యనారాయణ ఉన్నారు.

ఎక్సెల్‌ప్లాంట్‌లో పనులు పూర్తిచేయాలి : కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం పరిశీలించారు. ఎంట్రెన్స్ గేటు వద్ద ఏర్పాటు చేసిన సెక్యూరిటీ రూమ్, నూతనంగా కొన్న పరికరాలను పరిశీలించి ఎక్కడెక్కడ ఏయే వస్తువులను అమర్చాలో అధికారులను దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంట్ ఆవరణలో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్లాంట్ ఆవరణలోని ట్రీ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, టౌన్ ప్లానింగ్ సెక్షన్ స్క్రాప్, స్క్రాప్ ష్లేసింగ్ యూనిట్, ఆఫీసు బిల్డింగ్, మాట్రెస్స్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, సీ అండ్ డీ వేస్ట్ రీసైక్లింగ్ యూనిట్, వెహికల్ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న కాలువల శుభ్రతకు ప్రజలంతా బాధ్యతగా సహకరించేలా పర్యవేక్షించాలని, కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో, వీధుల్లో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని సూచించారు. కాలువల శుభ్రత, పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 34వ వార్డ్ సీకే రెడ్డి రోడ్డు, మీసాలరావు బ్రిడ్జి ప్రక్కన, కాలువ ప్రక్కన ఉన్న చెక్క పెట్టెలను అక్కడి నుంచి తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు. బందరు రోడ్డులోని దూరదర్శన్ ఆఫీసు దగ్గర జరుగుతున్న కారిడార్ ఫూట్ పాత్ నిర్మాణ పనులు, ఫూట్ పాత్ నిర్మాణ పనులను పరిశీలించారు. నగరంలోని అన్ని ప్రధాన జంక్షన్లు అభివృద్ధి పర్చే విధంగా నగర పాలక సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి, డీసీపీ జుబిన్ శిరన్ రాయ్, ఈఈ నారాయణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

సమాజంలో వైద్యుల పాత్ర కీలకం

విశాలాంధ్ర- విజయవాడ (వన్ టౌన్): సమాజం లో వైద్యుల పాత్ర కీలకమని బిఆర్టిఎస్ వాకర్ క్లబ్ అధ్యక్షులు వాకర్ గుర్రం ఏడు కొండలు అన్నారు. శనివారం డాక్టర్స్ డే పురస్కరించుకుని క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక దుర్గా పురం హెల్త్ సెంటర్ లోగల వైద్యులు హరి చందన, అరుణ కుమారి, లిఖిత లను క్లబ్ తరపున ఘనం గా సత్కరించారు. ఈ సందర్భముగా క్లబ్ కార్యదర్శి కొండా య గుంట రాము మాట్లాడుతూ కరోనా సమయంలో వైద్యులు,హెల్త్ సిబ్బంది సమాజానికి చేసిన సేవలను కొనియాడారు,ఈ కార్యక్రమంలో బిఆర్టిఎస్ క్లబ్ కోశాధికారి డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్,లయన్ దుంపల లక్ష్మి కుమారి, కొండా ఏసు పాదం,బత్తిన సీతా రామయ్యా,పోతుల విల్సన్ రాజు,బలిజ ఆదర్శ్,మల్లు దుర్గా రెడ్డి,హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేత

విశాలాంధ్ర-ఏ కొండూరు : మండలంలోని ఏ కొండూరు రామచంద్రపురం గ్రామాలలో శనివారం అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ప్రజలు వివిధ రకాల సర్టిఫికెట్ల కొరకు దరఖాస్తులు చేసుకోగా ఆ సర్టిఫికెట్లను ఈ కార్యక్రమాల ద్వారా నేరుగా ప్రజలకు అందజేశారు ఏ కొండూరులో జరిగిన కార్యక్రమానికి సర్పంచ్ వేంపాటి రజిని అధ్యక్షత వహించగా ఎంపీడీవో కేఏస్ రవికాంత్ పాల్గొనగా రామచంద్రపురం గ్రామంలో సర్పంచ్ సీతయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తాసిల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు ఇంకా ఈ కార్యక్రమలలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి వైస్ ఎంపీపీలు సిద్ధం పద్మ గుంటక శివారెడ్డి వాళ్లతోపాటు రెవిన్యూ పంచాయతీరాజ్ శాఖల సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు

అర్హులైన ముసాయిదా లబ్ధిదారుల జాబితా ప్రదర్శన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : డాక్టర్ వైఎస్ఆర్ ఉంచిత పంట బీమా-పీఎంఎఫ్‌బీవై ఖరీఫ్ 2022(దిగుబడి ఆధారిత పథకం) ముసాయిదా అర్హులైన లబ్ధిదారుల జాబితా ప్రదర్శనకు ఉంచినట్లు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు జిల్లా వ్యవసాయాధికారి ఎస్.నాగమణిమ్మ శనివారం తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ, మూలపాడు, కంచికచర్ల మండలం పరిటాల రైతు భరోసా కేంద్రాల్లోను, ప్రతి పంట జాబితాలను కంచికచర్ల, నందిగామ, మందర్లపాడు, వీరులపాడు మండలాల్లోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లోను గత నెల 29 నుంచి ఈనెల 3వ తేదీ వరకు ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు. ఈ నెల 8న సీఎం వైఎస్ఆర్ ఉచిత పంటల భీమా-ప్రధాన మంత్రి పసల్ బీమా యోజన పథకం బీమీ పరిహారాన్ని విడుదల చేస్తారని తెలిపారు. ఆయా రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించిన జాబితాలను పరిశీలతించుకుని ఏమైనా అభ్యంతరాలతు ఉంటే రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. జిల్లాలో వరి పంటకు రూ.11.06లక్షలు, పత్తికి రూ.381.14 లక్షలు బీమా పరిహారం మంజూరు చేసినట్లు తెలిపారు.

పారిశ్రామిక ప్రమాదాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

సెజ్ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ : పారిశ్రామిక ప్రమాదాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. యాజమాన్యాల లాభాపేక్ష, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా శుక్రవారం అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ లో జరిగిన పారిశ్రామిక ప్రమాదంలో రెండు నిండు ప్రాణాలు కాలిపోయాయని, మరో ఐదుగురు చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక తనిఖీ అధికారుల పర్యవేక్షణా అధికారాలను కుదించడం, అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వలన తరచూ ఇలాంటి పారిశ్రామిక ప్రమాదాలకు కారణమని ఆరోపించారు. కోవిడ్ ప్రభావ కాలంలోనే కాకుండా కోవిడ్ తదనంతరం కూడా పరిశ్రమలపై అటు లేబరు అధికారుల, ఇటు ఫ్యాక్టరీ ఇన్ స్పెక్టర్ ల పర్యవేక్షణలు లేకుండా పోయాయని పేర్కొన్నారు.

ది స్వర్ణ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

నెం.జి.3054, గవర్నరుపేట, విజయవాడ-2. ఫోన్: 2572741, 9848924625

బంగారపు నగల వేలం ప్రకటన

నీ దిగువ పట్టికలో పేర్కొనబడిన వ్యక్తులు మా వద్ద బంగారు నగలు తాకట్టుపెట్టి అప్పు తీసుకొనియున్నారు. సదరు బాకీలు సకాలములో చెల్లించనందున వాటి బకాయిలు పూర్తిగా చెల్లించి నగలు విడిపించుకోవలసినదిగా మా వద్ద గల చిరునామాకు పలుమార్లు నోటీసులు పంపినను సదరు బకాయిలు చెల్లించనందున ది.07.07.2023 శుక్రవారం సాయంత్రం 4.00 గంటలకు బ్యాంకు ఆవరణలో మా వద్ద తాకట్టులో ఉన్న వస్తువులను వేలము వేసి బకాయిలకు జమ చేయబడును. ఇంకనూ ఏమైన బాకీ మిగిలి ఉన్న యెడల చట్టరీత్యా బాకీదారుల నుండి వసూలు చేయబడును. ఆసక్తి ఉన్నవారు వేలములో పాల్గొనవచ్చును. ఎట్టికారణము చేతనైనా వేలము నిలుపువేయుటకు గాని వేలము ఆఫరు తిరస్కరించుటకు గాని సర్వ హక్కులు బ్యాంకు వారిపై ఉన్నవి. పాడుకున్నవారు నగదు వెంటనే చెల్లించవలెను.

క్రమ సంఖ్య	ఋణఖాతా నెంబరు	బకాయిదారుని పేరు	స్థూల బరువు గ్రాములలో
1	3066	కోనేరు ఉమారాణి	121
2	3067	కోనేరు ఉమారాణి	176
3	3068	యమ్ వి నగేష్	100
4	3069	కోనేరు శిరీష	81
5	3070	మల్లిపేడి హేమ	96

తేది : 03.07.2023

ఎ.వి.రమణ
సి.ఇ.ఒ.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి, మైలవరం కోర్టు

ఓ.యస్ నెం : 69/2021

బిట్వీన్ :

వజ్రాల వర్ధనమ్మ - వాది

మరియు

1. తోకా నాగరాజు 2. తోకా నాగమల్లేశ్వరి - ప్రతివాదులు

1. తోకా నాగరాజు తండ్రి కోటయ్య, ఆర్/ఓ నజ్జపాడు గ్రామ, చంద్రగూడెం (పోస్టు) మైలవరం (మం) ఎన్టీఆర్ జిల్లా

2. తోకా నాగమల్లేశ్వరి భర్త నాగరాజు ఆర్/ఓ నజ్జపాడు గ్రామ, చంద్రగూడెం (పోస్టు) మైలవరం (మం) ఎన్టీఆర్ జిల్లా

పై కోర్టు నందు మీ యొక్క హాజరు నిమిత్తం ది.04-07-2023వ తేదీన వాయిదా వున్నది. సదరు వాయిదా రోజు ఉదయం 10.30 ని॥లకు మీరు కానీ, మీ తరఫున లాయర్ గాని హాజరై, మీ యొక్క సమాధానం తెలుపగలరు. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది : 04-07-2023

// బై కోర్టు ఆర్డర్//

వి.టి. కిషోర్, న్యాయవాది,
డోర్ నెం :14-76, మైలవరం
సెల్ : 994808482

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

కృష్ణాజిల్లా (పాత) : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, మాచవరం బ్రాంచి, డోర్ నెం. 32-26-12/బి/2, కార్మికనగర్, పోస్టాఫీస్ ఎదురుగా, మాచవరం, విజయవాడ-520 004. ఫోన్ : 0866-2435459, తేది: 12-07-2023 ఉదయం 9:30 గంటలకు

అజిత్‌సింగ్‌నగర్: 5778 6888 7089 7242 7251 7275 7276 7338 7355 7356 7402 7418 7434 7435 7446 7496 7497 7516 7521 7534 7535 7536 7557 7558 7580 7600 7610 7611 7639 7645 7690 7704 7713 7736 7781 7784 7788 7790 7800 7805 7806 7814 7818 7821 7829 7832 8239 8313 8360 8394 8405 8455 8476 8498. **గన్నవరం:** 173 602 685 744 754 817 844 846 876 919 936. **గుడివాడ:** 2928 3038 3668 3707 3765 3776 3819 3845 3873 3894 3962 4129 4157 4190 4201 4213. **మాచవరం:** 7028 7029 7331 8590 8728 10704 10783 10803 10865 10870 10878 10978 10979 10980 10981 10982 10999 11022 11073 11091 11102 11119 11128 11158 11159 11171 11193 11209 11216 11217 11246 11262 11263 11269 11270 11280 11318 11337 11344 11361 11382 11413 11459 11477 11479 11497 11512 11516 11529 11530 11538. **మచిలీపట్నం:** 9523 12150 12227 12228 12259 12263 12300 12304 12365 12422 12423 12438 12463 12544 12556 12558 12567 12572 12573 12586 12593 12645 12656 12668 12675 12686 12689 12728 12741 12751 12775 12776 12786 12801 12819 12935 13173 13236 13268 13272 13312 13323 13494 13495. **నూజివీడు:** 11563 11630 11655 11682 12185 12210 12243 12288 12317 12341 12357 12371 12399 12414 12419 12420 12476 12530 12560 12571 12581 12590 12602 12630 12671 12702 12723 12735 12753 12773 12795 12845 12898 12929 12938 12942 12948 12949 13002 13033 13035 13048 13050 13058 13069 13070 13071 13075 13095 13120 13169 13199 13200 13209 13298 13299 13327 13344 13360 13362 13363 13365 13391 13400 13403 13418 13429 13433. **వన్‌టౌన్ - విజయవాడ :** 1822. **తిరువూరు:** 22525 2542 2618 2620 2624 2676 2715 2754 2945 2985 3021 3030 3136 3283 3384 3400 3404 3450 3509 3553 3554 3557 3573 3605 3640 3642 3695 3704 3727 3743 3754 3773 3775 3813 3823 3840 3846 3851 3859 3891 3907. **ఉయ్యూరు:** 9087 18018 19347 19467 19629 19644 19727 20003 20087 20095 20164 20262 20281 20319 20515 20586 20646 20656 20664 20694 20715 20726 20850 20875 20908 20940 20941 21014 21026 21030 21034 21042 21049 21050 21056 21062 21072 21073 21138 21140 21171 21184 21242 21257 21265 21505 21525 21526 21530 21532 21675 21718 21760 21787 21795 21807 21810 21822 21848 21850 21909 21929 21967 22012 22016 22049 22050 22056 22062 22068 22070 22071.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినవారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ వేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనివేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేది, స్థలం మార్పుటకు కంపెనీ వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం 11-07-2023వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : 0866-2435456

తేది: 02-07-2023 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

-రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ కార్యదర్శి సాంబశివరాజు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : స్థానిక గుణదల ఆంబిటస్ వరల్డ్ స్కూల్ లో శనివారం ఉదయం ఇన్వెస్టిచర్ సెర్మోని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అభిషేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ కమిషన్ కార్యదర్శి వి సాంబశివరాజు పాల్గొని ముందుగా జెండా వందనం చేసి, విద్యార్థి నాయకులను మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవరుచుకుని ఉత్తమ నాయకులుగా ఎదగాలని, నాయకుడు కావాలంటే దృఢమైన సంకల్పం ఉండాలన్నారు. ప్రధానోపాధ్యాయులు అభిషేక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు పాఠశాలలో విద్యార్థుల సమస్యలపై నిస్వార్థంగా పోరాడాలని తోటి విద్యార్థులను గౌరవించడం మారుతున్న కాలానుగుణంగా తాను మారుతూ నిరంతరం పాఠశాలభివృద్ధికి కృషి చేసేవాడే నిజమైన నాయకుడు అన్నారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుడు విజయ్ కుమార్ విద్యార్థి నాయకులతో మార్చింగ్ చేపించి వారికి బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరంలో సినీ హీరోయిన్ శ్రీ లీల సందడి

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : ప్రముఖ సినీ హీరోయిన్ శ్రీ లీల శనివారం నగరంలో సందడి చేసింది . వినూత్న నటనతో ప్రేక్షకుల మనసు దోచుకున్న ఈమె విజయవాడ నగరంలో ఒక్కసారిగా తల్లుక్కుమంది. ప్రముఖ సిల్వర్ జ్యువలారీ షో రూమ్ ను ప్రారంభించాడానికి ఆమె నగరానికి విచ్చేసింది. పెద్దయెత్తున అభిమానులు ఆమెను సెల్ఫిలతో ముంచెత్తారు. నగరం మొత్తంలో ఒక్కసారిగా పండుగ వాతావరణం ఏర్పడింది. సిల్వర్ ఆభరణాల తయారీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును పొందిన ప్రముఖ గోయాజ్ సిల్వర్ సంస్థ తన మూడో షో రూం నీ విజయవాడ నగరంలో యంజి రోడ్డు లో ప్రారంభించింది.. ఈ షో రూమ్ నీ ప్రముఖ సినీ హీరోయిన్ శ్రీ లీలా చేతులమీద ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి శ్రీల మాట్లాడుతూ ఈ షో రూమ్ లో ఉన్న డిజైన్స్ చాలా అద్భుతంగా ఉన్నాయని చిన్న పిల్లల దగ్గర నుండి పెద్దవాళ్ల వరకు అందరిని తప్పకుండా ఈ వెండి ఆభరణాలు ఎంతగానో ఆకట్టుకుంటాయన్నారు. అనంతరం మరికొన్ని సినీ విశేషాలను అభిమానులతో పంచుకున్నారు. మీ డాన్స్ ఆకట్టుకుంటుందని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు ఆమె నవ్వుతూ పాటకు తగ్గ ఆట అన్న విధంగా సమాధానం ఇచ్చారు. రావిపూడి తో చేస్తున్న యూట్యూబ్ షాట్స్ కు మంచి స్పందన లభిస్తుందన్నారు. రాబోయే చిత్రాలలో తనను ఆదరించాలని ఆమె కోరారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన హీరోయిన్ శ్రీ లీలా గోయాజ్ సిల్వర్ జూలరీని ధరించి షోరూమ్ లో సందడి చేశారు.

అంతర్ జిల్లా క్రికెట్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సీజన్ 2023-24 సెంట్రల్ జోన్‌లోని ఇంటర్ డిస్ట్రిక్ట్ మ్యాచ్‌లలో పాల్గొనేందుకు క్రింది మహిళా క్రీడాకారులు కృష్ణా జిల్లా క్రికెట్ అసోసియేషన్ (అడ్హాక్ కమిటీ) సీనియర్ మహిళలు, అండర్ 23, అండర్ 19, అండర్15 జట్లకు ప్రాతినిధ్యం వై వహించే క్రీడాకారులు ఎంపిక పూర్తి అయింది. దీనిలో భాగంగా సీనియర్ మహిళలు అండర్ 23 కోసం దయానా - కెప్టెన్ గా, వైస్ కెప్టెన్ గా పి రంగ లక్ష్మి, కె. దాత్రి,ఎం. బవనా,టి. నివేదిత, ఎన్.కె నిఖిత, ఎ. రోహిణి, పి. శ్రీజ, ముసా?న్,ఎం.లేఖన,వర్ధిని,ఎం. పూజిత, ఎం.అంజూమ్, బి. పుష్ప, ఎ. ఆశా. ఎంపిక అయ్యారు. స్టాండ్ బైస్ లో చందన, ఎం.గీతాంజలి,జి. నౌష్ని, మెహనూర్ ఎంపిక అయ్యారు. ఇక అండర్ 19 మహిళల విభాగంలో కెప్టెన్ గా పి. రంగ లక్ష్మి, వర్ధిని, పూజిత, ఎం.లేఖన,జస్నా మెహక్ ,కె. కీర్తి,బి. పుష్ప,ఎం. అంజుమ్, గౌతమి, నికిత, ఎం.గీతాంజలి,చందన, వి. గాయత్రి, టి. నాగ చంద్రిక,ఎం. సుజన ఎంపికయ్యారు. స్టాండ్ బైస్ లో టి.విజయ్ లక్ష్మి .మెహనూర్తి. నౌష్ని ఎంపికయ్యారు. వీటితోపాటు అండర్ 15 బాలికల విభాగంలో కెప్టెన్ గా పి. లక్ష్మి అపర్ణ , వైస్ కెప్టెన్ ఎం. లక్షణ్య , బి. చైత్ర,ఆర్. ఇషికామయి, బి.తాన్సి సాయి,ఆర్. రోహిణి, ఎస్ డి ఉస్మా,గుణ చంద్రిక,స్రవంతి, సిహెచ్ ధనశ్రీ,ఆర్.చటన ప్రియ,కె. సౌక్య,యసస్విని,తేజస్విని,మానస యోశోధలు ఎంపికయ్యారు. స్టాండ్ బైస్ గా పి. సుమశ్రీ,కె. హారిక,ఎన్. సంగీత,డి. జెస్సీ నిత్య ఎంపిక చేసినట్లు కృష్ణా జిల్లా క్రికెట్ అసోసియేషన్ అడ్హాక్ కమిటీ చైర్మన్ టి త్రినాధ్ రాజు తెలిపారు.

రాయపూడికి పరామర్శ

విశాలాంధ్ర-అవనిగడ్డ : గత నెల చివరిలో రాయపూడి అన్నపూర్ణమ్మ అకాల మృతి చెందింది. జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు మాతృమూర్తి అన్నపూర్ణమ్మ అకాల మృతి చెందగా 9 వ రోజు అయిన శనివారం రాయపూడిని సి.పి.ఐ,సి.పి.ఎమ్, జనసేన, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు అన్నపూర్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి రాయపూడి వేణుగోపాల్‌రావును పరామర్శించి అన్నపూర్ణమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో ఆవుల బసవయ్య, మర్రె గంగయ్య, పిట్టల్లంక గ్రామ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మాజీ ఉపసర్పంచ్ అడపా శ్రీనివాస్, కోట రాంబాబులతో పాటు పలువురు పరామర్శించిన వారిలో ఉన్నారు.

చౌడేశ్వరీకి శాకాంబరీ అలంకారం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి పడమరవీధిలోని శ్రీరామలింగ చౌడేశ్వరీ అమ్మవారికి శనివారం శాకాంబరీ దేవిగా అలంకారం చేశారు. వివిధ రకాల కూరగాయలతో అమ్మవారి ఉపాలయంలో, అంతరాలయంలో, అమ్మవారిని విశేషంగా అలకరించారు. ఆలయ అర్చకులు బళ్ల విశ్వనాధం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శాకాంబరీ అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని భక్తులు పెద్దఎత్తున దర్శించుకున్నారు. పులి బసవనాగయ్య దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మూడురోజులపాటు శాకాంబరీ అలంకారం, పూజలు చేయనున్నారు.

అగ్ని ప్రమాదానికి లోనైన పశువులపాక

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ అంబేద్కర్ నగర్లో శనివారం మధ్యాహ్నం కంచర్ల మహాలక్ష్మి చెందిన పశువుల పాక దగ్ధమై 50 వేల రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని అగ్నిమాపక అధికారి కే వెంకటేశ్వరరావు తెలిపారు. కరెంటు షార్ట్ సర్క్యూట్ మూలంగా అగ్ని ప్రమాదం జరిగిందని వివరించారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం : ఖాజా

విశాలాంధ్ర-పెడన : ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని పెడన మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ మహమ్మద్ ఖాజా అన్నారు. పట్టణ పరిధిలో 1వ సచివాలయంలో శనివారం ఇంచార్జ్ చైర్మన్ ఖాజా అధ్యక్షతన జగనన్న సురక్ష క్యాంపును అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటి రెండు మూడు వార్డుల నుంచి 216 మంది లబ్ధిదారులు వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన మున్సిపల్ కమిషనర్ బి మహేంద్ర, పెడన పట్టణ సచివాలయాల కన్వీనర్ మతిన్ ఖాన్, జగనన్న సురక్ష కార్యక్రమ పెడన పట్టణ ప్రత్యేక అధికారులు టిపిఓ ఏసుబాబు, ఆర్ఐ మణికుమార్ వైసిపి పట్టణ అధ్యక్షులు బందారు మల్లికార్జునరావు, మున్సిపల్ కౌన్సిలర్లు బల్ల పద్మ, బళ్ళ జోష్నారాణి, బళ్ళ గంగయ్య, మెట్ల గోపి, సచివాలయాల కన్వీనర్లు పేరక నాగేశ్వరరావు, పుష్ప, కారుపర్తి రాము, 1వ సచివాలయ అడ్మిన్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య యాత్ర

విశాలాంధ్ర-పెదపారుపూడి : భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమ వివరాలను ప్రజలకు తెలియచెప్పేందుకు తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా, పెదపారుపూడి గ్రామ సర్పంచ్ సప్పిడి సమీరా కిషోర్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మినీ మ్యానిఫెస్టోను తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం వర్ల మాట్లాడుతూ మహిళల కోసం అమ్మకు వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్ ప్రయాణం, యువతకు తోడుగా నిలిచే యువగళం, బీసీల రక్షణ చట్టం, పూర్ టు రిచ్, పథకముల ద్వారా రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, చప్పిడి కిషోర్, మండల, గ్రామ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే ఎం.విష్ణువర్ధన్ తెలిపారు. జగనన్న సురక్ష పథకం అమలుకు నగరంలోని 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరిపేట అమరావతి కాలనీలోని 233 వార్డు సచివాలయం, 26 డివిజన్ మారుతీ నగర్ 29, 30, 31 సచివాలయాలు, 35వ డివిజన్ పెజ్జోని పేట 220, 221 సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన వేదికను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఎంసీ పరిధిలోని అన్ని సచివాలయాల వాలంటీర్లు తమ క్లస్టర్‌లోని గృహాలను సందర్శించి, కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని, నేటి నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చనున్నారని తెలిపారు. జగనన్న సురక్షలో భాగంగా వార్డు సచివాలయ పరిధిలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశామని, ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందజేయడమే ఈ శిబిరాల లక్ష్యమని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ క్యాంపు ద్వారా ప్రజా సమస్యలకు సంతృప్తికరంగా పరిష్కారం అందించే జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నగరంలోని ప్రతీ కుటుంబానికి పథకాలు, పత్రాల సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని 286 సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని, ఈ క్రమంలో తొలి రోజు నగరంలోని అన్ని సచివాలయాల్లో ప్రారంభించి సమస్యల పరిష్కారానికి టోకెన్లు జారీ చేసినట్లు తెలిపారు. అర్హతున ప్రతి ఒక్కరిని గుర్తించి సంక్షేమ పథకాలు, ధృవపత్రాలు అందజేయటంతో పాటు పథకాలను నేరుగా ఆ ఇంటి వద్దనే అందిస్తున్నామని తెలిపారు. ఈ క్యాంపుల ద్వారా కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, మరణ ధ్రువీకరణ పత్రం, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, వివాహ ధ్రువీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డు, కొత్త రేషన్‌కార్డు, రేషన్‌కార్డు విభజన, కుటుంబ సభ్యుల పేర్ల మార్పుచేర్పు సేవలను అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ రెడ్డి, 57వ డివిజన్ కార్పొరేటర్ ఇ.దేవి, యూసీడీ పీవో శకుంతల, ఏడీహెచ్ శ్రీనివాసు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండల విద్యాశాఖ అధికారికి సన్మానం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లోపని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు శనివారం మండల విద్యాశాఖ అధికారి -2 గా నియమితులైన రవీంద్రనాథ్ నాయక్ కి స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. నూతనంగా మండల విద్యాశాఖ-2 అధికారి గా నియమితులు అయినా సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ మండల సభ్యులు బూరా ప్రసాద్, గింజుపల్లి రవి కుమార్, చుంచు రమేష్, కారింగుల రవికుమార్, ఎనమండల సత్యనారాయణ, గింజుపల్లి నరేష్, మరియు సిబ్బంది పాల్గొన్ని శుభాకాంక్షలు తెలియజేశారు..

ప్రజా సంక్షేమం కోసమే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న అన్నారు. తుమ్మలపాలెంలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ తో కలసి పాలడుగు జ్యోత్స్న పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు ప్రభుత్వం నుంచి అందే సర్టిఫికెట్ల వల్ల ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకూడదు, అనే ఒక ముఖ్య ఉద్దేశంతో జగనన్న సురక్ష అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గతవారం స్పందన కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కలసి పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా లబ్ధి పొందిన గుంటుపల్లి, తుమ్మలపాలెం, జూపూడి గ్రామ ప్రజల ఇళ్ల స్థలాల అభివృద్ధి విషయంలో ఇబ్బంది పడుతున్నారని ఎంపీపీ పాలడుగు జోష్న , కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. కేవలం వారంలోపు సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన కలెక్టర్ శుక్రవారం మీ సమస్య పరిష్కారమైందని నాలుగైదు రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని తెలియజేశారని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించినందుకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మరియు మండల స్థాయి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇప్పటికే అప్లై చేసుకున్న వారికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా జగ్గయ్యపేట పట్టణం ప్రభుత్వ హాస్పిటల్ నందు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు,తుమ్మల నాగమణి,పటాన్ అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం నాడు హాస్పిటల్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వివిధ సేవలను అందిస్తున్న ప్రభుత్వ హాస్పటల్ వైద్యులను రాష్ట్ర ప్రభుత్వవిప్,శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ సమాజంలో అన్ని వృత్తుల్లో కెల్లా వైద్య వృత్తి ఎంతో పవిత్రమైన ఉన్నతమైనది అన్నారు.భగవంతుడు ప్రాణం పోస్తే వైద్యుడు ఆ ప్రాణాన్ని కాపాడే అత్యున్నతమైన వృత్తి వైద్య వృత్తి అన్నారు.అలాంటి వృత్తుల్లో ఉన్న వైద్యులందరిని మనం గౌరవించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆస్పటల్ నందు సేవలు అందిస్తున్న పలువురు వైద్య సిబ్బందిని పేరుపేరునా అభినందించి వారి సేవలను కొనియాడారు.

వైద్యుల దినోత్సవం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ వైద్యులు డా.బొమ్మారెడ్డి రామిరెడ్డి, స్థానిక జీవీఆర్ ఆసుపత్రికి చెందిన వైద్యులు కె.శ్రీనివాసరావు, వి.స్వాతిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేమూరి శ్రీనివాసరావు, డా.ఎం.శ్రీనివాస్, కార్యదర్శి కోట పుల్లారావు, సీనియర్ సభ్యులు జాన్‌బాబు, వెంకటరెడ్డి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రూరల్ మండలంలో ప్రారంభమైన జగనన్న సురక్ష

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ రూరల్ మండలం లింగవరం గ్రామ పంచాయితీ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం క్యాంపును ఎంపిపి గద్దె పుష్పరాణి జడ్‌పిటిసి గోళ్ళ రామకృష్ణలు శనివారం ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల వినతులను పరిష్కరించడంతోపాటు ఏ ఒక్కరూ మిగిలిపోకుండా అర్హులందరికీ వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చే లక్ష్యంతో అవసరమైన 11 రకాల ప్రధాన ధూపత్రాలను అందించడం గొప్ప విషయమన్నారు. అనతరం అర్జీ పెట్టుకున్న లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి కంభంపాటి రాజ్యలక్ష్మి, తహశీల్దార్ కె.ఆంజనేయులు, ఎంపిడివో వెంకటరమణ అర్‌డబ్లుఎస్ ఎఇ డి.వెంకటేశ్వరరావు, వైయస్సార్సీపి నాయకలు, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పేదలకు వస్త్రదానం చేసిన మెరైన్ సి.ఐ.

విశాలాంధ్ర-కోడూరు : పాలకాయతిప్ప మెరైన్ పోలీసు స్టేషన్ సి.ఐ.గా విధులు నిర్వహిస్తున్న వల్లభనేని పవన్ కిషోర్ పాలకాయతిప్ప సమీపం కరకట్టపై నివాసం ఉంటున్న యానాది కుటుంబాల వారికి వస్త్రములు శనివారం పంపిణీ చేసారు.విధి నిర్వహణతో పాటు సమాజ సేవ చేయటం కూడా విధిగా భావిస్తున్నట్టు ఆయన తెలియ చేసారు.

'జగనన్న సురక్ష' పేదలకు వరం

విశాలాంధ్ర- కంచికచర్ల: ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరంలాంటిదని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు తెలిపారు.కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం పై ప్రత్యేక సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అర్హులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణ స్థాయి పెంచేలా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని, జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిది అన్నారు.ప్రజలకు కావలసిన ప్రతి అవసరాన్ని తీర్చేలా కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డిదని, ప్రతి ఇంటికి మేలు జరిగేలా వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా వారి గడపల ముందుకు ప్రభుత్వ సిబ్బందిని పంపించి మంచి చూస్తున్నది వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. చిన్న చిన్న సాంకేతిక కారణాల వలన పథకాలకు అర్హత కోల్పోయిన వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చాలన్నదే వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుడ్డి విజయలక్ష్మి సత్యం, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి రమేష్, వైస్ ఎంపీపీ వెలగలేటి మాధవి, ఎమ్మార్వో, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

తన కుటుంబానికి ప్రాణహాని ఉంది... రక్షించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తన వ్యాపార లావాదేవీల కోసం నగదు తీసుకువెళ్ళుతుంటే పోలీసులు సీజ్ చేశారని ఆ నగదు వివరాలు చెప్పినా తీరిగి ఇవ్వటం లేదని ప్రభుత్వంలోని పెద్దల దృష్టికి తీసుకువెళ్ళానే కక్షతో పోలీసులు తన కుటుంబాన్ని బెదిరిస్తున్నారని తమకు పోలీసుల వలన ప్రాణహాని ఉందని గవర్నర్ కలుగజేసుకుని తనకు న్యాయం చేయాలని తిరపతి పట్టణంలోని సుభాష్ నగర్ చెందిన ఎస్ సయ్యద్ మీర్ అరోపించారు.శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన స్నేహితులతో కలసి మీర్ టీవి అనే యూట్యూబ్ చానెల్ ప్రారంభించామని దాని ద్వారా రాష్ట్రంఓల జరగుతున్న అనేక అవినీతి అక్రమాలను బయటకు తీయటం వాటని అవినీతి నిరోధక శాఖ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళాతు ఉండేవారన్నారు.అయితే తన స్నేహితుడి ప్రలోభపెట్టి దానికి సంబంధించిన విడియోలు కెమెరాలు,ల్యాప్‌ట్యాప్‌లు కొంత నగదు తన దగ్గర నుండి పోలీసులు తీసుకున్నారన్నారు. దీనిపై ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్ళినా ప్రయోజనం కలగలేదన్నారు.అయితే ఈ విషయం పోలీసు ఉన్నతాధికారులకు తెలియటంతో న్యాయం చేస్తామని నమ్మబలికి తన భార్య దగ్గర 37 సంతకాలు చేయించుకొని,డబ్బులు ఇవ్వలేదన్నారు.అంతే కాకుండా మాపై అట్రాసిట్ కేసులు బనాయించి బెదిరించి పంపించారన్నారు.నా కుటుంబానికి ప్రాణహాని ఉందని రాష్ట్ర గవర్నర్ కలిసి న్యాయం చేయమని కోరుతా అని తెలిపారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

విశాలాంధ్ర- కంచికచర్ల: రాష్ట్రోపాధ్యాయ సంఘం కంచికచర్ల మండల శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పేరకలపాడు, గండేపల్లి, కీసర, పెండ్యాల, వేములపల్లి, శౌరి అమరవరం గ్రామాలలో నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఎస్ టి యు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు వేముల బిక్షమయ్య మాట్లాడుతూ (1)ఎంఈఓ -1 పోస్టులను జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల చేత భర్తీ చేయాలని డిమాండ్ చేసినారు.(2) ఉద్యోగ ఉపాధ్యాయులకు ఏ విధమైన ఉపయోగం లేని జీపీఎస్ విధానాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులపై బలవంతంగా రుద్దకుండా సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరినారు.(3) ఉపాధ్యాయులకు, విద్యావ్యవస్థకు తీవ్రమైన నష్టం కలగజేస్తున్న జీవో నెంబర్ 117 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసినారు.(4) ఎంఈఓ -1 లేని చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసి ఉపాధ్యాయులకు జూన్ నెల జీతం అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈరోజు జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా శాఖ అధ్యక్షుడు వేముల బిక్షమయ్య, రాష్ట్ర కార్యదర్శి చిలకా విక్టర్ నగేష్, జిల్లా ఉపాధ్యక్షుడు అక్కల అంజిరెడ్డి, జిల్లా కౌన్సిలర్లు మాదుగుల బుచ్చిబాబు, శేషం గోపాలరావు, గుజ్జర్ల పూడి వెంకటేశ్వర్లు, కంచికచర్ల మండల శాఖ ఉపాధ్యక్షులు నంద్రు సురేష్ బాబు, షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకం ప్రారంభం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన సురక్ష పథకాన్ని శనివారం ప్రారంభించారు. తొలిరోజు కలగర గ్రామంలో తహశీల్దారు చంద్రశేఖర్, చంద్రుపట్లలో ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలకు అవసరమైన ధృవీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు దేశిరెడ్డి రమ, భూబత్తుల బాలకొండయ్య, ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

యలమర్రులో జగనన్న సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 11 రకాల ధ్రువపత్రాలను ఉచితంగా అందించడానికి మండలంలోని యలమర్రు గ్రామ సచివాలయంలో పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని జగనన్న సురక్ష విధానమును గ్రామస్తులకు వివరించారు. అనంతరం అర్జీ పెట్టుకున్నా వ్యక్తులకు ధ్రువపత్రాలను తన చేతుల మీదుగా శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైసిపి సీనియర్ నాయకులు గోళ సోమేశ్వరరావు, ఆ గ్రామ సచివాలయ కన్వీనర్ ఎన్. శ్యామల, గ్రామ సర్పంచ్ కొల్లూరు అనూష, ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి తహసిల్దార్ వి. నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.